వైభవంగా తాళమ్మ గ్రామోత్సవం

గూడూరురూరల్: గ్రామదేవత తాళమ్మ గ్రామోత్సవాన్ని శనివారం వైభవంగా ప్రారంభమైంది. ఏటా భోగి పండుగకు ముందురోజు ఆనవాయితీగా నిర్వహించే అమ్మ వారి గ్రామోత్సవాన్ని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన చైర్‌పర్సన్ పీ దేవసేనమ్మ, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ప్రారంభించారు. అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, దేవసేనమ్మ, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాసిన నాగులు, గిరిబాబు, కోదండరామయ్య, సురేష్‌రెడ్డి, ముని, అన్నం మురళి, తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా ఊంజల్‌సేవ

రాపూరు: మండలంలోని పెంచలకోనలో శనివారం రాత్రి పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవికి ఊంజల్‌సేవ శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం అభిషేకం, తిరుప్పావై, పూలంగిసేవ నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను నిత్యకల్యాణ మండలపంలో కొలువు దీర్చి, విశేషాలంకరణ చేసి శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. రాత్రి స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను తిరుచ్చిలో ఊజంల్‌సేవ నిర్వహించారు.

పక్షుల కేంద్రంలో అడిషనల్ డీజీపీ

దొరవారిసత్రం: నేలపట్టు పక్షుల కేంద్రాన్ని ఏపీఎస్పీ అడిషనల్ డీజీపీ అతుల్‌సింగ్ కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. ఆయన తొలుత కేంద్రంలో విడిది చేసే విహంగాలను బైనోక్యులర్‌లో వీక్షించారు. అనంతరం పర్యావరణ కేంద్రంలో విహంగాల జీవన శైలి చిత్రాలను తిలకించారు. ఆయన వెంట ఎస్‌ఐ తిరుమరావు, సిబ్బంది ఉన్నారు.

నిత్యావసర వస్తువుల పంపిణీ



నాయుడుపేటటౌన్: పట్టణంలోని వృద్ధాశ్రమంలో ఏ సుబ్రహ్మణ్యం శనివారం వృద్ధులకు దుస్తులతోపాటు నిత్యావసర సరుకులు, బియ్యం తదితర వస్తువులను పంపిణీ చేశారు. అలాగే పిండి వంటలు, నగదు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఈ సందర్భంగా సునీత, బెన్నిని అభినందించారు. గుంటూరు లక్ష్మయ్య పాల్గొన్నారు.

మహిళలకు చీరలు పంపిణీ

గూడూరురూరల్: పట్టణ సమీపంలోని టిడ్కో అపార్ట్‌మెంట్ వద్ద శనివారం డాక్టర్ సీఆర్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విష్ణు వందన, శశిరేఖ, దేవిక, సుందరయ్య, రత్నం పాల్గొన్నారు.

వికసిత్ భారత్ గ్రామసభలు

ఓజిలి: మండలంలోని కర్రబల్లవోలు, మనవాలి గ్రామాల్లో శనివారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర గ్రామసభలను ఈఓపీఆర్డీ మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోగ్యబీమా హెల్త్‌కార్డులను పంపిణీ చేశారు. 16 మంది లబ్ధిదారులకు ఉజ్వల దీపం కనెక్షన్లను పంపిణీ చేశారు. సర్పంచ్ సురేష్‌రెడ్డి, వీరమ్మ, వైద్యాధికారి మాధవ్, గ్యాస్ నిర్వాహకులు సుబ్బారావుయాదవ్, బీజేపీ అధ్యక్షుడు వరప్రసాద్, కార్యదర్శులు రేణుక, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

రాపూరు: పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి శనివారం వైఎస్సార్ జిల్లాకు చెందిన ఇడెం హరిబాబు, ఆయన సతీమణి రాజేశ్వరి రూ.1,00,116 నగదు విరాళంగా అందజేసినట్లు దేవస్థానం ఈఓ జనార్దన్‌రెడ్డి తెలిపారు. దాతలకు మూడు ఆలయాల్లో ప్రత్యేక దర్శనం కల్పించి. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రధానార్చకులు పెంచలయ్యస్వామి, సిబ్బంది వెంకటసుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు

సైదాపురం: సంక్రాంతి పండుగ సందర్భంగా జూదం, కోడి పందేలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేతే కఠిన చర్యలు తప్పవని సైదాపురం ఎస్‌ఐ వాసు హెచ్చరించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో శనివారం ఆయన మాట్లాడుతూ సంక్రాంతిని కుటుంబ సమేతం సంతోషంగా జరుపుకోవాలని కోరారు.

కండలేరులో 12.741 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం నాటికి 12.741 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 40 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్ కు 5, లోలెవల్ కాలువకు 210 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

క్రీడా కిట్ల పంపిణీ

వాకాడు: ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో ఇటీవల నిర్వహించిన మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు శనివారం అధికారులు క్రీడా కిట్లు పంపిణీ చేశారు. ఎంపీడీఓ గోపీనాథ్ మాట్లాడుతూ మండల స్థాయి పోటీల్లో 5 జట్లు విజయం సాధించి, నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాయని చెప్పారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోట: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నాయకులు కోరారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర శనివారం కోటలో నిర్వహించారు. బీజేపీ నాయకులు సారంగం రమేష్‌బాబు, వెంకయ్య, వాసు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో వాకాడు

వాకాడు: జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాకాడు మండలం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోందని వైస్ ఎంపీపీ వీ వెంకటరమణయ్య అన్నారు. శనివారం వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఎంపీపీ కే అనుసూయమ్మ ఆధ్వర్యంలో సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం వాకాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కే దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చాక వాకాడు అభివృద్ధి చెందిందని చెప్పారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై చర్చించారు. తహసీల్దార్ నరసింహారావు, ఎంపీడీఓ గోపీనాథ్, ఏఎంసీ చైర్‌పర్సన్ వీ నాగభూషణమ్మ, వైస్ ఎంపీపీ నిర్మల, అజిత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, జనార్దన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

రాపూరు: ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో రాపూరులో శనివారం నిర్వహించిన కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేసినట్లు ఆ సమితి నాయకులు శివకుమార్ తెలిపారు. రాపూరుకు చెందిన వివేక్ జట్టుకు ప్రథమ బహుమతి, తేజా జట్టుకు ద్వితీయబహుమతి లభించిందన్నారు. విజేతలకు కప్‌తోపాటు షీల్డ్ కూడా అందించినట్లు తెలిపారు.

ఆర్మూరు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం

రాపూరు: తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా ఆర్మూరు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి (బీజేపీ)రాపూరు మండలం వెలుగోను గ్రామస్తులు శనివారం ఘన స్వాగతం పలికారు. వెలుగోను గ్రామం ఎమ్మెల్యేకి అత్తగారు ఊరు కావడం ఎమ్మెల్యేగా విజయం సాధించి తరువాత తొలిసారి సంక్రాంతి పండుగకు ఆయన ఇక్కడికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు మురళీమోహన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

చిల్లకూరు: మండలంలోని మోమిడి, వరగలిలో సర్పంచ్‌ల సహకారంతో శనివారం మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో సుమారు 90 మంది పాల్గొని రంగవల్లులు తీర్చిదిద్దారు. రంగవల్లుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా స్వర్ణలతారావు, సావిత్రి విహార్, శ్రీనితిరెడ్డి, జ్యోతిరెడ్డి, సర్పంచ్‌లు లావణ్య, మాధవి వ్యవహరించారు.

వెంకటగిరిలో సంక్రాంతి రద్దీ

వెంకటగిరిరూరల్: పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో వస్త్రాలు, పండ్లు, కిరాణా సామగ్రి కొనుగోలు చేసే పనిలో పడ్డారు. దీంతో అన్ని రకాల దుకాణాలు రద్దీగా మారాయి.

జామానికండ్రిగలో..

జామానికండ్రిగలో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలో తొలుత మహిళలకు ముగ్గుల పోటీలు, ఉట్టి, మ్యూజికల్ చైర్ తదితర పోటీలు నిర్వహించారు. తెలుగు సంప్రదాయలతో దుస్తులు ధరించి గొబ్బెమ్మను పెట్టి, గొబ్బిపాటలు పాడుతూ సందడి చేశారు. జైసింగ్, అలేఖ్య, కేశవులు, పార్థు, హరికృష్ణ, లక్ష్మి, సాయి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో నూతన అధ్యాయం



బుక్‌లెట్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పంపిణీ చేసి, నూతన అధ్యాయం సృష్టించారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎనిమిదో వార్డులోని పెరియవరం, మరాటపల్లెలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేదురమల్లి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, వారి యోగక్షేమాలను అడిగి తె లుసుకున్నారు. వారి సమస్యల పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్‌కుమా ర్‌రెడ్డి మాట్లాడుతూ మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్ధిదారు ల ఖాతాలకే సంక్షేమ పథకాల నగదు జమ చేస్తూ రాష్ట్రంలో సు వర్ణ పరిపాలన అందిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో బరిలో తాను నిలుస్తున్నానని, ప్రజలకు సేవ చేసే అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. అనంతరం బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ బాలయ్య, కౌన్సిలర్లు వహిదా, ఏ శ్రీనివాసులు, ఏ శంకరయ్య, పార్టీ జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి సీ హరికృష్ణ, నేతలు ఆర్ వెంకటకృష్ణమనాయుడు, జే కామాక్షి, సురేష్ బాబు, సుబ్రమణ్యం, సీహెచ్ మురళి పాల్గొన్నారు.

సంప్రదాయం విలసిల్లాలి

వెంకటగిరి(సైదాపురం): సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటింటా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు విలసిల్లేలా పండుగ జరుపుకోవాలని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆకాంక్షించారు. తిరుపతి జిల్లాతో పాటు వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

కొనుగోళ్ల కోలాహలం

నాయుడుపేటటౌన్: తెలుగు సంప్రదాయాలకు జీవం పోసేలా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వస్తు సామగ్రి, దుస్తుల కొనుగోలు కోసం వచ్చిన జనంతో దుకాణాలు రద్దీగా మారాయి. ప్రజలు పండుగ వస్తువుల కొనుగోలుతో బిజీగా ఉన్నారు.

ఘనంగా భోగి సంబరాలు

నాయుడుపేటటౌన్: పట్టణంలో శనివారం రాత్రి నుంచే యువకులు భోగి పండుగను కోలహలంగా జరుపుకుంటున్నారు. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో భోగి మంటలు వేశారు.

క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం



క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, ఈ క్రమంలోనే క్రీడలను ప్రోత్సహిస్తూ ఏటా కనుమూరు హరిచంద్రారెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించనున్న మాస్టర్స్ క్రికెట్ లీగ్ పోటీలను శనివారం గూడూరులోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డితో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేందుకు క్రీడలు అవసరమన్నారు. డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఇలాంటి క్రీడా పోటీలు జరగడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కనుమూరు హరిచంద్రారెడ్డి, బాలసుబ్రమణ్యం, సురేష్, రాజేంద్ర, నాగేశ్వరరావు, లవకుమార్, విజయ,తదితరులు పాల్గొన్నారు.

తూర్పుకనుపూరుకు చేరిన రాముని అక్షింతలు



అక్షింతల ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి శనివారం అయోధ్య నుంచి శ్రీరాముని అక్షింతలు చేరాయి. వీటిని ఆలయ చైర్‌పర్సన్ సీ ఇంద్రసేనమ్మ, సర్పంచ్ ఏ నాగమ్మ, ఈఓ నవీన్ కుమార్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి ఎదుట ఉంచి పూజలు చేశారు. అనంతరం అక్షింతలను గ్రామంలోని ప్రతి ఇంటికి పంపిణీ చేశారు.

వ్యాపార కేంద్రంగా గూడూరు



వస్త్రదుకాణంలో కొనుగోలుదారుల రద్దీ



స్వీట్లు కొనుగోలు చేస్తున్న ప్రజలు

చిల్లకూరు: చెన్నైకు 100 కిలోమీటర్ల దూరంలో గూడూరు ఉండడంతో మంచి వ్యాపార కేంద్రంగా విరాజిల్లుతుంది. గూడూరు డివిజన్ సహజ వనరులకు నెలవు. ఇక్కడ దొరికే మైకా, క్వార్జ్, సిలికా, నిమ్మ, ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేస్తుండడంతో గూడూరు జంక్షన్ వ్యాపార కూడలిగా మారింది. దీంతో ఇక్కడ కార్పొరేట్ నగరాలకు దీటుగా వ్యాపార రంగం కొత్త పుంతలు తొక్కుతుంది. గతంలో ఈ ప్రాంతం వారు చిన్న జబ్బు చేసినా చెన్నై లాంటి మహా నగరాలకు వెళ్లి అక్కడ వైద్యం చేయించు కోవాల్సివచ్చేది. అయితే నేడు పలు వ్యాధుల నిపుణులైన వైద్యులు కార్పొరేట్ వైద్యశాలలను తలపించేలా ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే పలు రకాల సూపర్‌బజార్లు, మాల్స్, ఆటోమొబైల్ దుకాణాలు కొలువుదీరాయి. బయట ప్రాంతాల కన్నా తక్కువకు పలు వాహనాలు, వస్తువులు, దుస్తులు, దొరుకుతుండడంతో ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఇక్కడకు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. దీంతో ప్రతిరోజు గూడూరు పట్టణం రద్దీగా మారి జనంతో కిక్కిరిసి పోతుంది. ఈ క్రమంలో వ్యాపార సంస్థలు కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు పలు రకాల రాయితీలు ఇస్తున్నాయి. ఎక్కువగా ఇంజినీరింగ్ కళాశాలలు ఉండడంతో విద్యార్థులు బయట ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ చదువుతున్నారు. వీరికి అవసరమైన బైక్‌లు ఇక్కడ అతి తక్కువ ధరకు దొరుకుతున్నాయి. దీనికితోడు షోరూమ్‌లు రాయితీలు ప్రకటిస్తున్నాయి. దీంతో ఎక్కువ మంది బైక్ ప్రేమికులు, షోరూమ్‌లో తమకు నచ్చిన బైక్‌లను కొనుగోలు చేసేందుకు ఇష్ట పడుతుంటారు. ఈ క్రమంలోనే పట్టణానికి సమీపంలో ఉన్న హీరో షోరూమ్, అనీల్ బజాజ్ బైక్ దుకాణాల యజమానులు ప్రతి పండుగకు రాయితీలు ఇస్తూ వ్యాపరాలను వృద్ధి చేసుకుంటున్నారు. అలాగే నూత ఫ్యాషన్లలో కొత్త ఒరవడిని సృష్టించే మెన్స్‌వేర్ దొరుకుతాయనే నానుడి తీసుకుని వస్తున్నారు. అలాగే కొత్త, పాత వాహనాలను మిరిమెట్లు కొలిపించేలా స్పీడ్ కార్ వాష్‌లు వాహనదారుల ప్రయాణానికి ఇబ్బంది లేకుండా తక్కువ సమయంలోనే పనులు చేసి ఇస్తున్నారు. చెన్నైలాంటి పెద్ద నగరాలలోనే శస్త్రచికిత్సలు అందించే మెల్ల కన్ను చికిత్సను హరిక కంటి వైద్యశాలలో అందిస్తున్నారు. అలాగే విరిగిన ఎముకలకు, మోకీలు మార్పిడికి, మానసిక చికిత్సకు దూరంలోని చెన్నైకు వెళ్లకుండా గూడూరులోనే సందీప్ ఆర్థోకేర్‌లో శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. చెన్నైలో దొరికే స్టీల్ సామాన్లు పీవీఎస్ మెటల్స్‌లో దొరుకుతున్నాయి.